# పరీక్ష పోయిందా? ఐ పిటీ యూ!

"కావెంట్"

"సీతారామడు పోర్త్ ఫారం ఫెయిలయ్యాడు."

"ఏమిటీ? సీతారావుడి పరీక్ష పోయిందా? నేన్నమ్మలేను."

"పాపం, వాళ్ళ సీతారావుడి పరీక్ష పోయిందిటండీ!"

"నిజమే? ఆశ్చర్యంగా ఉందే!"

"మనబ్బాయి కలిసి అతన్తో చదువుకున్నాడు చూడండి....సీతారామడని.... సన్నగా....ఎర్రగా....పొడుగ్గా ఉంటాడు. అదే రామేశ్వరంగారి మూడో అబ్బాయి. అబ్బ! మన ప్రక్క వీధిలో పెద్ద మేళ్లేమా? ఆకుపచ్చరంగు మేడండీ! వాళ్ళబ్బాయిది పరీక్ష పోయిందిట."

"అరే! వాడేదో కాస్త తెలివయినవాడనీ....వాడితో కలిసి చదువుకుంటే మన వాడు బాగుపడతాడనీ వాణ్ణక్కడికి పంపించాను. ఇంతకీ మన వెధవ చేమయ్యింది?"

"మనవాడు ప్యాసయ్యేళ్లెండి!"

"నయమే, వాడితో కూడినందుకు మన వాడిదీ పోలేదు!"

"హలో! గోపాల్-నువ్వు ఇది నమ్ముతున్నావా? అసలు నమ్మగలవా అని?"

"ఏమిటి?"

"సీతారావుడి పరీక్ష పోయిందట."

"వ్వాట్"

"చాలా విచారించ తగ్గ విషయం."

"మీ మూడో అబ్బాయి సీతారావుడి పరీక్ష తప్పిందట."

"ఔను, అదే నాకూ అర్థం కాలేదు. తెలివైనవాడే. మా వాణ్ణి నేను పొగుడుకోవటం అని అనుకోకండి. చాలా జాగ్రత్తగా చదువుతాడు. అర్థం చేసుకుంటాడు."

"ఏయ్, లల్లీ! నీ 'మ్యెరతేలు' పరీక్ష పోయిందటా!"

"పోవే! నువ్వూ నీ కబుర్లూనూ. పెద్ద చెప్పొచ్చావ్! అతని పరీక్ష పోవడమేమిటి?"

"పోనీ కల్యాణి నడుగు! అంత నమ్మక పోతే!"

"ఏం, కల్యాణీ, నిజమేనా?"

"నిజమే!"

"మ్చ....మ్చ....యిందులో యేదో మోసం ఉంది."

"పెద్ద తెలివైన వాడని అందరూ అంటూంటే, ఓహో, నిజమేకామోసనుకున్నా."

"పరీక్ష కాస్తా తగల వెట్టావటగా?"

"హి యీజ్ వెరీ యింటెలిజెంట్!"

"మోస్ట్ బ్రిలియంట్...."

"చాలా తెలివైన వాడండి!"

"మరెందుకు పరీక్షలో తప్పాడుటా?"

"క్లాసు టీచరు దగ్గర ట్యూషన్ చదవకుండా, నెలకాపడీ చదివించకుండా ఉంటే నా బొంద పరీక్ష తప్పకేమవుతుంది? తప్పక తప్పుతుంది!"

---